క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న దాతలు

సుల్తానాబాద్: పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన జునుగరి అశోక్ ఇటీవల మూర్చ వ్యాధితో మృతి చెందాడు. కాగా మంగళవారం అశోక్‌నగర్ గంగపుత్ర యువజన సంఘం, వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీ సంఘం సభ్యులు, దాతల సహకారంతో సేకరించిన రూ.65వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు గిరుగుల సమ్మయ్య, సభ్యులు శ్రీనాథ్, రాకేశ్, తిరుపతి, అంజి, రవి, గిరుగుల రాజేశం, భీమయ్య, రాములు, దాత జూపాక కుమారస్వామి పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత

సుల్తానాబాద్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత కోరారు. మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో మంగళవారం ఎస్‌జీఎఫ్ అండర్ 14, 17 మండల స్థాయి క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సుల్తానాబాద్ ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ దాసరి రమేశ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్, సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, సంధ్య, మణిమాల, సునీత, వెంకటలక్ష్మి, సరోజ, సంపత్, సత్యం, శివ, ఇక్బాల్, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ బోనాలు



శాలపల్లెలో నల్లపోచమ్మ బోనాలు

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లెలో నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బోనాల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమానికి జెడ్పీచైర్మన్ పుట్ట మధు, బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్‌రెడ్డి హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించారు. సర్పంచ్‌లు తాటికొండ శంకర్, నీలం సరిత, ఉపసర్పంచ్ సతీశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లెలో నిర్మించిన నల్లపోచమ్మ గుడికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు రూ.10వేలు విరాళంగా పంపించగా మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు గుడి కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, బిల్లా వెంకటేశ్, బిల్లా కృష్ణ, బంగారు మహేశ్ పాల్గొన్నారు.

పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

రామగుండం: రైల్వేస్టేషన్ ప్రధాన రహదారిలో ఉన్న ఉమ్మడి రామగుండం మండల పరిషత్ కార్యాలయ భవనంలో మంగళవారం పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని అంతర్గాం ఎంపీపీ దుర్గం విజయ, జెడ్పీటీసీ ఆముల నారాయణ ప్రారంభించారు. అనంతరం పంచాయతీరాజ్ డీఈ శంకరయ్య నూతన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అంతర్గాం మండల వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ హాజరయ్యారు.

మండల సభకు సర్పంచ్‌ల గైర్హాజరు

- మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ వ్యాళ్ల అనసూర్య

పాలకుర్తి: ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి సర్పంచులు గైర్హాజరు కావడంతో సమావేశం మొక్కుబడిగా కొనసాగింది. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరై గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉన్నప్పటికీ మంగళవారం జరిగిన పాలకుర్తి మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు గైర్హాజరయ్యారు. దీంతో సమావేశం మొక్కుబడిగా కొనసాగింది. ఉమ్మడి పాలకుర్తి మండలంలో 19గ్రామ పంచాయతీలు ఉండగా పాలకుర్తి, బామ్లానాయక్ తండా, రాణాపూర్, రామారావుపల్లి గ్రామాల సర్పంచులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. మండలంలో ఏడుగురు ఎంపీటీసీలకు గాను ఎంపీపీ, వైస్ ఎంపీపీ, బసంత్‌నగర్, కొత్తపల్లి, పాలకుర్తి, కన్నాల ఎంపీటీసీలు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. మొత్తం ఎంపీటీసీల సంఖ్యలో మూడో వంతు ఎంపీటీసీలు హాజరు కావడంతో సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామపంచాయతీల సమస్యలను చర్చించుకునేందుకు సర్పంచులు హాజరు కాకపోవడం అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది. బసంత్‌నగర్‌లో మిషన్ భగీరథ తాగునీరు రావడం లేదని, గ్రామ పంచాయతీ దగ్గర నిర్మించిన భగీరథ ట్యాంకు కాంట్రాక్టర్ నాణ్యతగా నిర్మించలేదని ట్యాంకు కూలే స్థితిలో ఉందని కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా సభ దృష్టికి తీసుకొచ్చారు. కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి నీరు బసంత్‌నగర్ ప్రధాన రోడ్డుపై వదలడంతో రోడ్డుపై బురద నీరు చేరుతోందన్నారు. బామ్లానాయక్ తండా సర్పంచ్ రాజునాయక్ మాట్లాడుతూ తండా వాసులు ఎస్టీ కులధ్రువీకరణ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటే తహసీల్దార్ కార్యాలయంలో రిజెక్ట్ చేస్తున్నారని తెలిపారు. రిజెక్ట్ చేయడానికి కారణాలు చేసుకుంటామని సీనియర్ అసిస్టెంట్ పోచం బదులిచ్చారు. అనంతరం వివిధ శాఖల నుంచి హాజరైన అధికారులు సమావేశంలో నివేదికలను నామమాత్రంగా చదివి ముగించారు. ఎంపీపీ వ్యాళ్ల అనసూర్య మాట్లాడుతూ మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి సర్పంచులు హాజరు కాకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, సర్పంచ్‌లు దుర్గం జగన్, రాజునాయక్, శ్రీనివాస్, శేర్ల లక్ష్మీపతి, ఎంపీటీసీలు పాత భాగ్యలక్ష్మి, దుర్గం కుమార్, సంతపురి ప్రియాంక, అతిక్, కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, అధికారులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



మాట్లాడుతున్న సీఐ వేణుగోపాల్

యైటింక్లయిన్‌కాలనీ: గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని గోదావరిఖని టూటౌన్ సీఐ వేణుగోపాల్ కోరారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన గణేశ్ ఉత్సవ, నిర్వాహకుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణపతి విగ్రహాల మండప నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని పోలీస్‌స్టేషన్‌లో సమర్పించాలన్నారు. టూటౌన్ రెండో సీఐ అఫ్జలోద్దీన్, ఎస్సై మధుసూదన్, పోలీస్ సిబ్బంది, కాలనీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దావు రాజిరెడ్డి, సభ్యులు బాలయ్య, మూకిరి రాజు, దాసరి శ్రీనివాస్, దేవేందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

రామగిరి: వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలని మంథని సీఐ సతీశ్ సూచించారు. రామగిరి పోలీసుస్టేషన్‌లో మంగళవారం గణేశ్ ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎస్సైలు కటికె రవిప్రసాద్, దివ్య, ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

కమాన్‌పూర్: వినయ చవితి నవరాత్రి ఉత్సవాలలో వినాయక మండపాల నిర్వాహకులు పోలీసు అధికారులు సూచించే నిబంధనలు తప్పకుండా పాటించాలని కమాన్‌పూర్ ఎస్సై బేతి రాములు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు.

మంథని: శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని మంథని సీఐ సతీశ్ కోరారు. మంగళవారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని వినాయక మండపాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సై కిరణ్‌కుమార్, ఎస్సై 2 రాణి, పోలీసు సిబ్బంది, గణేశ్ నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వారసంతలో దొంగతనం

- ఒకేరోజు 10 సెల్‌ఫోన్‌లు మాయం

ధర్మారం: మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే వారసంతలో దొంగలు రెచ్చిపోతున్నారు. మంగళవారం ఒక్కరోజే పది మంది సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్నారు. ఇందులో ఐదుగురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిగతా వారు ఇంటిముఖం పట్టారు. సంతలో దొంగలు ఉంటారన్న విషయం తెలిసిన వారు జాగ్రత్తగా ఉండగా.. విషయం తెలియని వారు తమ సెల్‌ఫోన్‌లను షర్టు జేబులో ఉంచుకుని కొనుగోలు చేస్తున్న క్రమంలోనే సెల్‌ఫోన్‌లను దొంగలిస్తున్నారు. రెండేళ్లుగా ఈ సంతలో దొంగతనం జరుగుతున్నప్పటికీ దొంగలను పోలీసులు అదుపుచేయలేకపోతున్నారు. మహిళల నుంచి బంగారు నగదు ఎత్తుకెళ్లిన సంఘటనలు ఉన్నాయి. సంబంధిత అధికారులు దొంగతనాలు జరగకుండా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

డివిజన్‌లో కమిషనర్ క్షేత్ర పర్యటన



గురుకుల మార్గంలో రహదారి పరిశీలన

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని రైల్వేస్టేషన్ ఏరియా, శివాజీనగర్, నూర్‌నగర్ తదితర కాలనీల్లో మంగళవారం కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్ సంబంధిత శాఖ అధికారుల బృందం, కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్‌తో కలిసి క్షేత్ర పర్యటన చేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఎస్టీకాలనీ మీదుగా అంతర్గాం మండలానికి వెళ్లే బైపాస్ రహదారి మార్గంలో ఉన్న మట్టి రహదారి చిన్న వర్షానికే వరద నీరు నిలిచి గురుకుల, ఐటీఐ విద్యార్థులతో పాటు మండలాలకు రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కార్పొరేటర్ ప్రత్యక్షంగా చూపించారు. అదే విధంగా డివిజన్‌లోని పలు వీధులతో పాటు ప్రధాన డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించడంలో ఆలస్యం జరుగుతోందని, సత్వరమే పనులు ప్రారంభించాలని కమిషనర్‌ను కోరారు. స్పందించిన కమిషనర్ తక్షణమే మట్టిరోడ్డును పునరుద్ధరించి రాకపోకలకు ఆటంకాలను తొలగిస్తామని, డ్రైనేజీ పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. కమిషనర్ పర్యటనలో వివిధ శాఖలకు చెందిన ఇంజనీర్లు, అధికారులు ఉన్నారు.

వినియోగదారుల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దాస్

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని సప్తగిరికాలనీలోని ప్రభుత్వ బీసీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో వినియోగదారుల హక్కులు, పోక్సో చట్టంపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు బి.దాస్, స్టేట్ జనరల్ సెక్రటరీ లలితశ్రీ మాట్లాడారు. వినియోగదారులను కల్తీ పేరుతో మోసం చేస్తున్న వ్యాపారులపై వినియోగదారుల ఫోరంలో ఎలా ఫిర్యాదు చేయాలనే విషయాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థినులను ఆకతాయి చేష్టలతో వేధింపులకు గురి చేస్తున్న వారిపై డయల్ 100కు ఎలా ఫిర్యాదు చేయాలి, వారిపై పోక్సో చట్టం ఎలా పనిచేస్తుంది అనే అంశంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ రజిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

14న గణేశ్ నవరాత్రులపై సమావేశం

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో 14న గణేశ్ నవరాత్రి ఉత్సవాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ తెలిపారు. సమావేశంలో నవరాత్రి ఉత్సవాలు, గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీవో మధుమోహన్

సుల్తానాబాద్: గ్రామాల్లో, పట్టణాల్లో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాల్సిన బాధ్యత బీఎల్‌వోలపై ఉందని పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో మంగళవారం బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

యువత ఓటుహక్కు వినియోగించుకోవాలి

రామగిరి: యువత ఓటరుగా నమోదు చేసుకొని రానున్న ఎన్నికల్లో ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాంచందర్‌రావు సూచించారు. జేఎన్టీయూ కళాశాలలో ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటు నమోదు కోసం ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారితో పాటు విద్యార్థుల నుంచి నలుగురు అంబాసిడర్లను నియమించారు. ఆఫీస్ సూపరిటెండెంట్ రవికుమార్, నోడల్ అధికారి పింగిలి కృష్ణారెడ్డి, అంబాసిడర్లు సాయిదీక్షిత్, సాగర్, యశ్వంత్, ప్రతిజ్ఞ, రెవెన్యూ సిబ్బంది రాజాబాబు, రాజేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పెద్దపల్లిరూరల్: అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద మంగళవారం సమ్మెకు దిగిన అంగన్‌వాడీ ఉద్యోగులు నిరసన తెలిపారు. సమస్యల సాధన కోసం సమ్మెకు దిగిన ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. నాయకులు కమలేశ్, రామలక్ష్మి, మహేశ్వరి, ఉమ, శ్రీలత, రేష్మ, లక్ష్మి, శోభ, సరోజ పాల్గొన్నారు.

ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

మంథని: అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంథనిలో రెండు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, రామగిరి మండల ఇన్‌చార్జి ఎడ్ల సదాశివ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బూడిద రాజు, నాయకులు కోరబోయిన మల్లిక్, ఊదరి కొమురయ్య, కాసిపేట అనిల్, బోసెల్లి శంకర్, కురుమ శేఖర్, తోట నాగరాజు ఉన్నారు.

పేదలకు దళితబంధు, బీసీబంధు వర్తింపజేయాలి



రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మారం: అర్హులందరికీ దళితబంధు, బీసీబంధు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంగళవారం రాస్తారోకో చేశారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి ధర్మపురి నియోజకవర్గంలో ఎందుకు జరగడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు మహిపాల్, నాయకులు రూప్లానాయక్, కోమటిరెడ్డి దేవేందర్ రెడ్డి, కాంపెల్లి రాజేశం, మోటపలుకుల సత్యం, మండే మహేందర్, బద్దం గంగారెడ్డి, ఎదుల్ల అంజయ్య, భూరగడ్డ శంకర్, వేల్పుల శంకర్, గడ్డం కొమురెల్లారెడ్డి, తుమ్మ నరేశ్, నార మహేందర్, నలిమెల రాజిరెడ్డి, కోట మహేందర్ పాల్గొన్నారు.

నాలుగు వారాల్లో ఏడుమాలలు

జ్యోతినగర్: వారంలోని ఏడురోజులు ఏడుగురు దేవతలను పూజిస్తూ ఏడురకాల మాలలు ధరించి పూజలు చేసి ఓ భక్తుడు తన భక్తిని చాటుకున్నాడు. ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌కు చెందిన రాంపల్లి శ్రీనివాస్ శ్రావణమాసంలో ఆదివారం మాత, సోమవారం శివుడు, మంగళవారం హనుమాన్, బుధవారం అయ్యప్ప, గురువారం సాయిబాబా, శుక్రవారం లక్ష్మీదేవి, శనివారం వేంకటేశ్వరస్వామిని కొలుస్తూ ఆయా మాలధారణ వేసుకుని తన దైవభక్తిని చాటుకున్నాడు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ యాదగిరి

జ్యోతినగర్: హైదరాబాద్‌లో జరిగిన 33వ నేషనల్ చాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో విశ్వభారతి హైస్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు. మంగళవారం అన్నపూర్ణకాలనీలోని హైస్కూల్ ఆవరణలో కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థ చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, సీనియర్ కరాటే మాస్టర్ మొండయ్య, అసిస్టెంట్ కరాటే మాస్టర్ కావ్య, ప్రిన్సిపాల్ ప్రవీణ్, హెడ్‌మాస్టర్ తిరుపతిగౌడ్ అభినందించారు.

నిరాశ్రయుల కోసమే నైట్‌షెల్టర్లు

కోల్‌సిటీ: నిరాశ్రయులకు రాత్రివేళ ఆశ్రమం కల్పించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం నైట్‌షెల్టర్లను ఏర్పాటు చేసిందని, దీన్ని నిరాశ్రయులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ కోరారు. సోమవారం అర్ధరాత్రి గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌తోపాటు సమీపంలోని నైట్‌షెల్టర్‌ను మెప్మా సిబ్బంది, వన్‌టౌన్ పోలీసులతో కలిసి కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు 10 మంది వరకు నిరాశ్రయులు బస్టాండ్‌లో నిద్రపోతుండడంతో, నైట్‌షెల్టర్‌లోనే రాత్రివేళల్లో పడుకోవాలని వారందరికీ కమిషనర్ కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి వివరాలను నమోదు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. తనిఖీల్లో మెప్మా ఇన్‌చార్జి పీడీ రజనీ, టీఎంసీ శ్వేత, సీవో ఉర్మిళ, నైట్‌షెల్టర్ మేనేజర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన జనక్‌ప్రసాద్

గోదావరిఖని: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేను ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ మంగళవారం కలిశారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. 12 అసెంబ్లీ, నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలను సింగరేణి ప్రాంతం ప్రభావితం చేస్తుందని, 2018 ఎన్నికల్లో 12 స్థానాలకు 8 స్థానాలు కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ గెలిచిందన్నారు. దీనికి ఖర్గే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

✦పెద్దపల్లి టికెట్ బీసీలకు కేటాయించాలి

జూలపల్లి: బీసీలు అత్యధికంగా ఉన్న పెద్దపల్లి నియోజకవర్గం అసెంబ్లీ సీటును బీసీలకు కేటాయించాలని మండల యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కోరెపు సంపత్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఉదయ్‌పూర్‌లో చేసిన తీర్మానంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ సీట్లు బీసీలకు కేటాయిస్తామని తీర్మానం చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి సీటును బీసీ వర్గానికి చెందిన ఓదెల జెడ్పీటీసీ గంట రాములు యాదవ్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు అమిరిశెట్టి రాజిరెడ్డి, దాడి కుమార్, మోహనయ్య, సాయిగౌడ్, పాటకుల నరేశ్, రాజయ్య, రమేశ్ ఉన్నారు.

✦చికిత్స పొందుతూ మృతి

పెద్దపల్లిరూరల్: పట్టణ శివారులోని రంగంపల్లి ప్రాంతానికి చెందిన బొంకూరి సతీశ్(36) అనే వ్యక్తి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. సతీశ్ ఈనెల 7న బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వరంగల్ తరలించారు. మృతుడి సోదరుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

✦డబుల్‌రోడ్డు పనులు చేపట్టాలి

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రమైన పెద్దపల్లి నుంచి జూలపల్లి మండల కేంద్రానికి వెంటనే డబుల్‌రోడ్డు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతియాదవ్ కోరారు. పెద్దపల్లి నుంచి వెంకట్రావుపల్లి, కాచాపూర్, వడుకాపూర్ మీదుగా జూలపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

✦కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

పెద్దపల్లిరూరల్: మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, నెలకు రూ.26వేల కనీసవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. క్యాంపు ఇన్‌చార్జి గజవెల్లి పురుషోత్తంకు వినతిపత్రం అందించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యం రావు, నాయకులు వెంకటస్వామి, చంద్రయ్య, కొమురయ్య, మల్లేశ్, రమేశ్, సతీశ్, రామ్మూర్తి, సురేశ్, శ్రీనివాస్, పద్మ, ప్రమీల, సుశీల, లక్ష్మి, రాజయ్య పాల్గొన్నారు.

✦ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కాల్వశ్రీరాంపూర్: శ్రావణమాసం చివరి మంగళవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో హనుమాన్ మందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

జ్యోతినగర్: శ్రావణ మాసం చివరి మంగళవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్ రింగ్ రోడ్ సమీపంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

✦మౌలిక వసతుల కల్పనకు కృషి

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆఆలయం, కదంబాపూర్‌లోని షాదిఖానాలో బోర్‌వెల్ కోసం ఎంపీటీసీల నిధులు కేటాయించారు. కాగా మంగళవారం ఎంపీపీ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట స్వప్న, సర్పంచ్‌లు తిరుమల, కొడెం సురేఖ, సింగిల్‌విండో చైర్మన్ కోట వీణ ఉన్నారు.

రజక సంఘం శ్మశాన వాటికకు మరమ్మతు చేయండి

సుల్తానాబాద్: రజక సంఘం శ్మశాన వాటికలో మరమ్మతులు చేసి బోర్‌వెల్ వేయాలని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు నిట్టూరు శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ఉన్న రజక సంఘం శ్మశాన వాటికలో మౌలిక వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, మౌలిక వసతులు కల్పించేలా చొరవ తీసుకోవాలని విన్నవించారు. సీనియర్ నాయకులు నిట్టూరి ఆనంద్, పోచాని, శ్రీనివాస్, మహేందర్, సంతోష్, నిట్టూరి శ్రీనివాస్, చాతల శివ ఉన్నారు.

కార్యదర్శిని బదిలీ చేయొద్దు

ఓదెల: మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన కార్యదర్శి ఆవుల శ్రీనివాస్‌ను తమ ఊరిలోనే కొనసాగించాలని కోరుతూ ఉపసర్పంచు గ్యారవేని నాగరాజు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్పీవో) వేణుగోపాల్‌కు విన్నవించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం జరిగిన గ్రామసభకు వార్డుసభ్యులు ఆసరి మల్లేశ్వరి, పాలకుర్తి సువర్ణ, గుండేటి సదయ్య, పాలితపు గట్టయ్య హాజరయ్యారు. కాగా ఇటీవల కార్యదర్శిని అంతర్గాం మండలం రాయదండికి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. అక్కడి కార్యదర్శిని శంకర్‌ను హరిపురం గ్రామానికి బదిలీ చేశారు. ఉపసర్పంచు మాట్లాడుతూ కార్యదర్శి తనకు అనుకూలంగా ఉండడం లేదని, అక్రమ బిల్లులకు మద్దతు ఇవ్వడం లేదని గ్రామ సర్పంచ్ పలుకుబడి ఉపయోగించి బదిలీ చేయించారని ఆరోపించారు. గ్రామస్తులు, వార్డుసభ్యులు డీఎల్పీవోకు పరిస్థితులను వివరించగా కలెక్టర్‌కు నివేదిస్తానని పేర్కొన్నారు. ఎంపీవో వాజీద్, గ్రామస్తులు ఎడవెల్లి విజయ్‌పాల్‌రెడ్డి, మాకోటి ఓదెలు, తుమ్మల లక్ష్మయ్య, చంద్రయ్య, గుండేటి శంకర్ పాల్గొన్నారు.

లోకోపైలట్స్ సమస్యలు పరిష్కరించాలి



ధర్నాలో పాల్గొన్న లోకోపైలట్స్

రామగుండం: లోకోపైలట్స్ సమస్యల పరిష్కారానికి మంగళవారం ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సికింద్రాబాద్‌లోని రైల్వే సంచాలన్ భవన్ ఎదుట నిర్వహించిన ధర్నాకు రామగుండం లోకోపైలట్స్ అధిక సంఖ్యలో హాజరయ్యారు. లోకోపైలట్స్ తమ టూల్‌బాక్సులను సహాయకులతోనే ఏర్పాటు చేయించాలని, సేఫ్టీ కేటగిరిలో లోకోపైలట్ల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ధర్నాలో అసోసియేషన్ ప్రతినిధులు సీహెచ్.రవి, ఎన్‌కే.పాల్, కిరణ్, కరుణాకర్, జగన్, రఫీ ఉన్నారు.

మట్టి విగ్రహాలను పూజించండి



అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంథని: వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు పూజించాలని కోరుతూ మంథనిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీగా బయలుదేరి అంబేడ్కర్ ప్రధాన చౌరస్తాలో అవగాహన కల్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండ కిషోర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమాదేవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, జిల్లా సోషల్ మీడియా చైర్మన్ ఆరెల్లి కిరణ్‌గౌడ్ ఉన్నారు.